# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 13-1-2026 పేజీలు : 13




# భూపాలపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12

భూపాలల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లిలో శ్రీ రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు, జంగేడులో మడేలయ్య మరియు శ్రీ రామాలయ నిర్మాణ పనులకు, రాంనగర్ లో దర్గా వద్ద ప్రహరీ గోడ నిర్మాణ పనులతో పాటు రూ.150 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఇతర ముఖ్య నేతలతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పట్టణ సుందరీకరణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామన్నారు. మిగతా 3లో...

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం

# త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




వరంగల్ కలెక్టరేట్ జనవరి 12 (ప్రజా జ్యోతి)

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు తెలిపారు.సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎస్ రామ కృష్ణారావు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యా సంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు.

మిగతా 10లో...



# ఇంటర్ పరీక్షలు సమన్వయంతో నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ సత్య శారద - ఫిబ్రవరి 2 నుండి ప్రయోగ పరీక్షలు

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 12 (ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 2 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలిపారు.

మిగతా 9లో...

# స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**నర్సంపేట జనవరి 12 (ప్రజాజ్యోతి)**

నర్సంపేట తన అద్భుత ప్రసంగాలతో సమాజంపై,ముఖ్యంగా యువతపై అత్యంత ప్రభావం కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు,రామకృష్ణ మిషన్ వ్యవస్థాపకుడు, భవిష్యత్ తరాలకు మార్గదర్శి అయిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే నా ఘన నివాళులు అర్పిస్తున్నాము.దేశ -ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి 163 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శప్రాయుడని,ఆయన బోధించిన దేశభక్తి,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.నర్సంపేట పట్టణ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల తరుపున బిజెపి కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు తరాల మార్గదర్శి అయిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో.... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,రూరల్ మండలాధ్యక్షులు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, మల్యాల సాంబమూర్తి,దుగ్యాల సమ్మయ్య,పొనుగోటి రవీంద్ర చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత,కందికొండ శ్రీనివాస్,మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు,పట్టణ కార్యదర్శి మాస్ శివ,యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్,తప్పెట్ల సతీష్, మాటేటి నాగరాజు బీజేపీ కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొని స్వామి వివేకానందకు ఘనంగా నివాళులు అర్పించారు.

# నిజాలను నిర్భయంగా రాసేటీ దమ్మున్న పత్రిక ప్రజా జ్యోతి

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉంటున్న పత్రిక**

**ప్రజా జ్యోతి దినపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి జనవరి 12 ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా స్రవంతిని అందిస్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక అభినందనీయమని ప్రజా జ్యోతి దినపత్రిక యాజమాన్యానికి అభినందనలు అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం ఆవరణలో ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ప్రజా జ్యోతి దినపత్రికను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ అనతి కాలంలోనే ప్రజల మనసులను దోచుకున్న ఏకైక పత్రిక ప్రజా జ్యోతి అని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రజా జ్యోతి పత్రికకు అభినందనలు అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి సామాజిక రుగ్మతలను వెలికితీస్తూ ప్రజల గళాన్ని ప్రభుత్వానికి వినిపిస్తున్న పత్రిక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి పదవి రద్దు చేయాలి

## టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కాటారం మండలం గుండ్రాతిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తప్పుడు బీసీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థిని వెంటనే తొలగించాలని, అలాగే రెండవ స్థానంలో నిలిచిన గోనే ముకుంద గారిని సర్పంచ్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, గోనే ముకుంద మరియు పార్టీ జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ గుండ్రాతిపల్లి గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల సమయంలో సమర్పించిన నామినేషన్ అఫిడవిట్, కుల ధ్రువీకరణ పత్రం తప్పుడు వివరాలతో కూడినవని, వాటిని జిల్లా కలెక్టర్ గారు మరియు సంబంధిత అధికారులు తక్షణమే తనిఖీ చేసి, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా





గౌరవ జిల్లా కలెక్టర్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులకు స్పందిస్తూ, ఈ అంశంపై తప్పకుండా సమగ్ర విచారణ (ఎంక్వయిరీ) నిర్వహిస్తామని, బాధితులకు న్యాయం చేస్తామని, అలాగే అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రవి పటేల్ తెలిపారు. అలాగే, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారు స్వయంగా భూపాలపల్లికి వచ్చి జిల్లా కలెక్టర్ గారితో నేరుగా మాట్లాడతారని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికీ న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకు దిగుతామని, మీడియా ముఖంగా అధికారులను రవి పటేల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రం సందర్శన



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 12.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి నందు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ హైయర్, లోయర్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు మూడవరోజు ఉదయం మరియు సాయంత్రం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ మరియు ఏ ఎం ఓ పింగిళి విజయపాల్ రెడ్డి పరీక్షా కేంద్రమును సందర్శించారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ 159 మంది దరఖాస్తు చేసుకోగా 113 మంది హాజరైనట్లు 46 మంది గైర్హాజరు అయినట్లు డ్రాయింగ్ హయ్యర్ గ్రేడ్ 50 మంది దరఖాస్తు చేసుకోగా 46 మంది హాజరైనట్లు 4 గురు గైర్హాజరైనట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పరీక్ష కేంద్రంలో త్రాగునీరు విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వీరి వెంట చీఫ్ సూపరింటెండెంట్ రామ్ ధన్, డిపార్ట్మెంటల్ అధికారి సతీష్ పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, సిట్టింగ్ స్క్వాడ్ రంగు అనూష ఉన్నారు.

# ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వంన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :**



ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్య లను విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని వారు ఇచ్చిన దరఖాస్తులను తీసుకోని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసారు. ఈ విధంగా ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 43 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని పంపించడం జరిగింది. ప్రజావాణి అనంతరం వివిధ అంశాల పైన అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ చేస్తు ముందుగా ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ లో పెట్టొద్దని క్షేత్ర స్థాయిలో వాటిని పరిష్కరించి ప్రజలకి భరోసా కల్పించేందుకు అధికారులు కృషి చేయలన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆధార్ అప్ డెషన్ ప్రక్రియ లో ( ఆధార్ లో మార్పులు, చేర్పులు ) జిల్లా టాప్ లో ఉందని, ఇలాగే కొనసాగేలా మానటరింగ్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు ప్రతీ రోజూ ఫర్టిలైజర్ షాప్ లను పర్యవేక్షణ చేస్తు రైతుల అవసరాలకు సరిపడా యూరియా సరైన విధంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు పెడుతున్నారా లేదా అని ప్రతీ నిత్యం తనిఖీ లు చేస్తు పరిశీలించాలన్నారు. పీఎం పోషణ యాప్ లో వంద శాతం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ జరగాలన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్ లకు సంబందించి కావాలిసిన ధ్రువ పత్రాలను ఎలాంటి ఆలస్యం చేయకుండా తహసీల్దార్ లు జారీ చేయాలన్నారు. జిల్లాలో మినీ మేడారం జరిగే ప్రాంతాల్లో వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యత లను త్వరగా చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీవో లు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12**

భూపాలల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లిలో శ్రీ రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు, జంగేడులో మడేలయ్య మరియు శ్రీ రామాలయ నిర్మాణ పనులకు, రాంనగర్ లో దర్గా వద్ద ప్రహరీ గోడ నిర్మాణ పనులతో పాటు రూ.150 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఇతర ముఖ్య నేతలతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పట్టణ సుందరీకరణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మున్సిపల్ పరిపాలనను మరింత పారదర్శకంగా,



బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెట్టవచ్చని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# కాళేశ్వరం లక్ష్మీదేవర బోనాలు

**జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణీ**



**కాళేశ్వరం, జనవరి 12 :ప్రజా జ్యోతి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామ నాయకపోడ్ ఆరాధ్యదైవమైన శ్రీ లక్ష్మీదేవర బోనాల జాతరను పురస్కరించుకొని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో 30 టీషర్ట్స్‌ను భక్తులకు మరియు గ్రామ యువతకు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ లక్ష్మీదేవర బోనాల జాతర కాళేశ్వరం గ్రామ ప్రజల ఆచార సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ "లక్ష్మీదేవర బోనాల జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది గ్రామ ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు నిదర్శనం. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సహకరించాలి" అని తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. భక్తుల సందడి, భక్తి శ్రద్ధలతో కాళేశ్వరం గ్రామం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది.గ్రామ ప్రజలందరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జాతర కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ లక్ష్మీదేవర స్వామి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెయిన్బో యూత్‌కు చారిత్రాత్మక గౌరవం

**"అక్కరాజుపల్లి యువత సేవా కృషికి జిల్లాల స్థాయిలో లభించిన గొప్ప గుర్తింపు"**



**తరిగొప్పుల జనవరి 12 ప్రజాజ్యోతి :**

అక్కరాజుపల్లి గ్రామ చరిత్రలో నిలిచిపోయే ఒక గర్వకారణ ఘడియ చేర్యాల కళ్యాణి గార్డెన్‌లో ఆవిర్భవించింది. వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, సిద్ధిపేట జనగాం జిల్లాల పరిధిలో బెస్ట్ యూత్ అసోసియేషన్‌గా అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ను ఎంపిక చేసి, అవార్డు తో పాటు రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలకోటి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ "రెయిన్బో యూత్ అసోసియేషన్ యువత శక్తిని సేవగా మార్చుతూ గ్రామానికి కొత్త గుర్తింపు తెస్తోంది. చెట్ల నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు, అవసరమైన వారికి సహాయం, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిజంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి. వీరి ప్రతి అడుగు స్వామి వివేకానంద ఆశయాలకు ప్రతిరూపం" అని హృదయపూర్వకంగా ప్రశంసించారు. గ్రామం కోసం త్యాగంతో పనిచేస్తున్న యువతకు ఇది కేవలం ఒక అవార్డు కాదు, వారి కష్టానికి, నిజాయితీకి, సేవా భావానికి లభించిన గొప్ప గుర్తింపుగా మారిందని ఆయన అన్నారు. ఈ విజయం అక్కరాజుపల్లి గ్రామ యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతూ, రేపటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ గౌరవం ద్వారా రెయిన్బో యూత్ అసోసియేషన్ పేరు రెండు జిల్లాల్లో మారుమోగడం ప్రతి గ్రామస్తుడి గుండెల్లో గర్వాన్ని నింపింది. ఈ అవార్డు మరింత సేవా మార్గంలో ముందుకు సాగేందుకు ఒక శక్తివంతమైన ప్రేరణగా మారుతుందని అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం రెయిన్బో యూత్ అధ్యక్షులు బొగం అనూప్ సభ్యులు అంకం రాజు మంచినీళ్ల హరి ప్రసాద్ వివేకానంద అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కట్ర్యాల మల్లికార్జున స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

**వర్ధన్నపేట జనవరి 12, ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామంలోని మల్లికార్జున దేవస్థానం జాతర పోస్టర్‌ను జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, చైర్మన్ చేవ్వల స్వామి, ఉపాధ్యక్షుడు చెంగల చిరంజీవి, కోశాధికారి చేవ్వల దేవేందర్, ఇటికాల ప్రశాంత్, బండారి ప్రశాంత్, అలాగే కామిల్ల లింగాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జాతరను ఈ ఏడాది భక్తిశ్రద్ధలతో మరియు సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు


**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 12**



సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మీ అంతయ్య ల ఆధ్వర్యంలో గ్రామంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్థానిక తాసిల్దార్ ఇమామ్ బాబా ఎంపీడీవో జయశ్రీ ఎస్సై జి శ్రావణ్ కుమార్ లు హాజరయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.మొదటి బహుమతి పోతుగంటి సునీత నగదు 5116/- ను తాసిల్దార్ ఇమామ్ బాబా ఎంపీడీవో జయశ్రీ చేతులమీదగా అందజేశారు 2వ బహుమతి 3116/- మాసు వనిత, మూడోవ 1116 /- బహుమతి వల్లాలనిరోషా గెలుచుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు తౌటం నవీన్, జెట్టి కుమార్, స్థానిక ఎస్సై శ్రవణ్ ముగ్గుల పోటీలో గెలిచినా వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు తమ ప్రతిభను కనబరిచేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువతీ యువకులు పాల్గొన్నారు

## స్వామి వివేకానందన యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చిట్యాల( ప్రజాజ్యోతి) జనవరి 12**



మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక చిట్యాల మండల తాసిల్దార్ ఇమామ్ బాబా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు ఈరోజు ప్రపంచ నలుమూలల వ్యాపించి ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నారని స్వామి వివేకానంద జయంతిని భారతదేశ వ్యాప్తంగా యువజన ఉత్సవంగా జరుపుకుంటారని బలమే జీవనం బలహీనతే మరణం లాంటి సూక్తులతోని యువకుల్లో మనోధార్యాన్ని నింపారని ప్రపంచ నలుమూలలకు మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలియజేశారని ఆయన యొక్క జీవితం దేశం కోసం పనిచేస్తుందని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకొని వివేకానందుని మార్గంలో నడవాలని తాసిల్దార్ ఇమామ్ బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి ఎస్సై శ్రావణ్ కుమార్ ఉప సర్పంచ్ బిజెపి చిట్యాల మండలాధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డ్ మెంబర్ తౌటం నవీన్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య వార్డు సభ్యులు జెట్టి కుమార్ చందు శనిగరం మొగిలి గుండ కుమార్ వల్లాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల వైపు రావాలి

### సీఎం కప్--2026 పోటీలను అందరూ విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 12, ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీగా నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలుత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్రీడా జ్యోతి ర్యాలీని ముగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు. క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఎమ్మెల్యే వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే హైదరాబాద్ కు క్రీడాకారుడు మెస్సిని తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి గ్రామం నుంచి, ప్రతి మండలం నుంచి యువ క్రీడాకారులు ముందుకు వచ్చి చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే యువతకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల కోసం మౌలిక వసతులు, క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, క్రీడలను ఒక కెరీర్‌గా చూసే దృక్పథన్ని పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతను, క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చీఫ్ మినిస్టర్ కప్--2026 పోటీలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.

# అక్కరాజుపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### మొక్కల నాటిన రెయిన్బో యూత్ సభ్యులు.సర్పంచ్ ఉపసర్పంచ్

### ఈరోజు నాటిన మొక్కే రేపటి జీవనాధారం. రెయిన్బో యూత్ అధ్యక్షులు బొగం అనూప్



**తరిగొప్పుల జనవరి 12 ప్రజాజ్యోతి:**
అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో చెట్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిసరాలను పచ్చగా, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బొగం అనూప్ మాట్లాడుతూ, "స్వామి వివేకానంద యువతకు శక్తి, ఆత్మవిశ్వాసం మరియు సేవాభావాన్ని నేర్పిన మహానీయుడు. 'లేచి నిలబడండి, లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి' అన్న ఆయన మాటలు ఈ రోజుకూ మనకు మార్గదర్శకం. ప్రకృతిని కాపాడటం కూడా దేశ సేవలో భాగమే. చెట్లను నాటడం ద్వారా మనం భవిష్యత్ తరాలకు శుద్ధమైన గాలి, మంచి జీవితం అందించగలుగుతాం. వివేకానంద గారి బోధనలతో ప్రేరణ పొందుతూ యువత సమాజ అభివృద్ధికి ముందుకు రావాలి' అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు ఉపసర్పంచ్ సురేష్ కార్యదర్శి రత్న యూత్ సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్ అంకం రాజు బైరి నరేష్ అక్తర్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా మంజూరు కోసం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి ఎస్టిమేషన్ కాపీ అందజేత



**రాయపర్తి జనవరి 12 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నిర్మాణాలు పూర్తి అవుతున్న జర్నలిస్టు కాలనీ (విలేకరుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) కి విద్యుత్ సరఫరా మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి రాయపర్తి జర్నలిస్టులు పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అఫ్సర్ పాషా, గారె సందీప్ కుమార్, మహమ్మద్ ఇబ్రహీం మండల జర్నలిస్టులతో కలిసి విద్యుత్ ఎస్టిమేషన్ కాపీని అందజేశారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న 25 మంది జర్నలిస్టులకు ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. ఐదు వరుసల్లో ఉన్న జర్నలిస్టుల కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్తు లైన్ల బిగింపు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల కోసం విద్యుత్ శాఖ అధికారులు తయారుచేసిన ఎస్టిమేషన్ కాపీని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందించి తొందరగా పనులు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు.

## పరామర్శించిన తౌటం నవీన్

**చిట్యాల( ప్రజాజ్యోతి) జనవరి 12**



గ్రామపంచాయతీ సిబ్బంది సరిగొమ్ముల మొగిలి ఇటీవల బైక్ ప్రమాదానికి గురికాగా హనుమకొండలోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా సోమవారం వార్డు మెంబర్ తౌటం నవీన్ వెళ్లి పరామర్శించారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా వేయించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 12**
పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా వేయించాలని పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ రాకేష్ అన్నారు. సోమవారం మండలంలోని తిరుమలాపూర్ రామచంద్రపురం అంగన్వాడీ టీచర్స్ అనిత పూల దేవి ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచులు సురేష్ రామచంద్రపురం సర్పంచ్ హేమలత హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ జయప్రద పిల్లలకు బాలామృతం పల్లి పట్టిలు పంపిణీ చేశారు పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ రాకేష్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా వేయించాలని అన్నారు అనంతరం ప్రజాప్రతినిధులకు అంగన్వాడీ టీచర్స్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ నర్సింగం, వార్డు మెంబర్స్ కార్యదర్శి మహేష్ టీచర్స్ మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు

- విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల వైపు రావాలి : ఎమ్మెల్యే నాగరాజు



**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలో టార్చ్ ర్యాలీ నిర్వహించిన క్రీడా జ్యోతి ర్యాలీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని అన్నారు. క్రీడా జ్యోతి ర్యాలీ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను, సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. క్రీడారంగ బలోపేతానికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.నేటి సమాజంలోని విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు రావాలని, సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడారంగ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవలే హైదరాబాద్ కు క్రీడాకారుడు మెస్సిని తీసుకొని వచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామం నుంచి, ప్రతి మండలం నుంచి యువ క్రీడాకారులు ముందుకు వచ్చి చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే యువతకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల కోసం మౌలిక వసతులు, క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ వంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో రాష్ట్రానికి గొప్ప క్రీడాకారులను అందిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని, క్రీడలను ఒక కెరీర్‌గా చూసే దృక్పథాన్ని పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.యువత తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతను, క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్‌లో మరింత పట్టుదలతో సాధన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చీఫ్ మినిస్టర్ కప్--2026 పోటీలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాంచెందర్,స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువత, క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి కలిగిన ఇద్దరి అరెస్టు




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12.**
భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న కుంట శివ s/o సారయ్య, వయస్సు: 31 సం. నివాసం: గ్రా. తాడిచెర్ల మం. మలహర్ రావు జిల్లా. జయశంకర్ భూపాలపల్లి మరియు ఉర్సు దిలీప్ కుమార్ s/o వేణు , వయస్సు: 27 సం. నివాసం: హనుమాన్ నగర్ భూపాలపల్లి పట్టణం అను ఇద్దరు సోమవారం ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండగా భూపాలపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చేసిన తనిఖీలో వారి వద్ద నుండి 1650 (1వెయ్యి 650 గ్రాములు) నిషేధిత గంజాయి లభ్యమైంది.ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం (ఎన్డీపీఎస్ యాక్ట్) ప్రకారం కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించి నామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై సమాచారం అందించాల్సిందిగా భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ గారు ప్రజలకు సూచించారు .

## దాడి చేసిన మహిళపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 12**



నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామానికి చెందిన దళిత మహిళ పరికి జ్యోష్ణ విధులు నిర్వహిస్తున్న తన ఆఫీసులో ఆటంకం కలిగిస్తూ దాడి చేసి కొట్టిన బ్రాహ్మణ అగ్రకులస్తురాలు గుండారపు చైతన్య పై చట్టరీత్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య లు అన్నారు. దళితురాలు తనతో సమానంగా ఆఫీసులో విధులు నిర్వహించడాన్ని జీర్ణించుకోలేని అగ్ర కులానికి చెందిన మహిళ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు దాడి చేసి కొట్టడం సహించరాని నేరం అని వారు అన్నారు దాడికి పాల్పడిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

## యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 12**



సోమవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ హరికృష్ణ, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేత హిందుస్థాన్ టీమ్

**విజేతలకు మెడల్స్ నగదు బహుకరించిన డి.ఎస్.పి సూర్యనారాయణ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీన నుండి 11 వ తేదీ వరకు నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేత హిందుస్థాన్ టీం మొదటి స్థానంలో నిలవగా వీరికి నగదు బహుమతిగా 20 వేల రూపాయలు మెడల్స్ ను డిఎస్పి సూర్యనారాయణ అందజేశారు. రెండవ బహుమతిగా అంబటిపల్లి గ్రామానికి చెందిన డ్రీమ్ 11 జట్టుకు నగదు పదివేల రూపాయలు మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని ఈ క్రీడలు ఐదు మండలాలకు అవగాహన కార్యక్రమంగా డ్రగ్స్ మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ సంబంధించిన వాటిని గూర్చి అవగాహన కల్పించడం కోసం నిర్వహించామని మా సబ్ డివిజన్ పరిధిలోని యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్, పలిమెల ఎస్సై రమేష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చుక్క సత్తయ్య స్మారక భవనానికి ఎకరం స్థలం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**లింగాల గణపురం, జనవరి, 12 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు వట్టిపల్లి సంపత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కురుమ కులస్తులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని అందుకు నా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కురుమ కులస్తులు ఐక్యంగా ఉండాలని కలిసి పని చేస్తే ఏదైనా సాధించవచ్చని అన్నారు. నా రాజకీయ ఎదుగుదలకు సహకరించిన నా కురుమ కులస్తులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాజకీయ ప్రాతినిధ్యం కావాలంటే పోరాటం చేయాలని అన్నారు. రాజకీయాలలో ఏ ఒక్క కులం ద్వారా గెలిచే పరిస్థితులు ఉండవని ఇతర కులాల సహకారం కూడా కావాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ఆ కులం యొక్క ఐక్యతను గుర్తించి వాళ్ళ యొక్క ఓట్లను గుర్తించి మాత్రమే అవకాశాలు ఇస్తాయని తెలిపారు. అందరూ ఐక్యంగా ఉంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని అన్నారు. కడవేండిలో నిర్మిస్తున్న దొడ్డి కొమురయ్య భవనానికి 2లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. జనగామ జిల్లా కేంద్రంలో చుక్క సత్తయ్య స్మారక భవనం ఏర్పాటుకు ఎకరం స్థలం, నిధులు మంజూరుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు విషయాన్నీ బీర్ల ఐలయ్య నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. కొమురవెల్లి



దేవస్థానం కమిటీ చైర్మన్ పదవి కురుమలకే వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. గ్రామాలలో కురుమ సంఘం కమిటీ హాల్స్ నిర్మాణంలో తప్పకుండా నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కురుమలు విద్యాపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లింగాల ఘనపూర్ మండలానికి సంబంధించిన 13మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 75వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి క్యామ మల్లేష్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు బండ చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు బెల్దేసిద్ది లింగం, జయ మల్లేష్, కురుమ సంఘం యూత్ అధ్యక్షులు గణేష్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ప్రజాజ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలి**

**- తహసిల్దార్ ముప్పు కృష్ణ**

**- ఎస్సై వడిచర్ల గోవర్ధన్**






**నల్లబెల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి):**
నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు. కలం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ప్రజాజ్యోతి విలేకరి కొమ్ము రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల స్థాయి ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై వడిచర్ల గోవర్ధన్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ పీ బీ ఆచార్య సంయుక్తంగా క్యాలెండర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.పత్రికలు సమాజానికి అద్దం పట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజాజ్యోతి పత్రిక నిష్పక్షపాత వార్తలతో పాఠకుల మన్ననలు పొందుతూ, ప్రజాసేవలో మరింత ముందుండాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు పడాల మురళి, వొళ్ళాజీ.సురేష్, బచ్చు కిరణ్ కుమార్, జహంగీర్ పాషా పాల్గొన్నారు. వీరితో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జనవరి 18న మేడారంలో కేబినెట్ సమావేశం?

**ఏటూర్ నాగారం జనవరి 12 ప్రజా జ్యోతి**
జనవరి 18న ములుగు జిల్లాలోని మేడారంలో కేబినెట్ సమావేశంతెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 18న మేడారంలో జరిగే అవకాశం ఉంది! సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలోనే ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు.



18వ తేదీ ఉదయం ఖమ్మం నగరంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సభ అనంతరం, మధ్యాహ్నం మేడారంలో కేబినెట్ భేటీ జరిగే అవకాశం ఉంది. రాత్రి మేడారంలోనే సీఎం రేవంత్ రెడ్డి బస చేయనున్నారు. 19వ తేదీ ఉదయం సమ్మక్క-సారలమ్మ నూతన ప్రాంగణాలను ప్రారంభించనున్నారు.

# తుది ఫోటో ఓటర్ల జాబితా విడుదల

**వర్ధన్నపేట జనవరి 12, ప్రజా జ్యోతి**



రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన నోటిఫికేషన్ మేరకు వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలోని 12 వార్డుల తుది ఫోటో ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. తుది ఓటర్ల జాబితాను వరంగల్ ఆర్డీవో కార్యాలయం, వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయం మరియు వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలోని నోటీస్ బోర్డులపై ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత తుది జాబితాను ప్రకటించినట్లు కమిషనర్ చెప్పారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : తహసీల్దార్ వెంకటస్వామి

**పర్వతగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**



క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి షటిల్ పోటీలకు తహసీల్దార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పర్వతగిరి ఎస్సై భోగం ప్రవీణ్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలను ఎంచుకోవాలని అన్నారు. పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ గ్రామంలో మరిన్ని క్రీడలను కొనసాగించేందుకు ప్రోత్సహిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ త్వరలో మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జ్యువెలర్స్ యజమాని రామ్ నివాస్, సత్య సాయి ట్రేడర్స్ యజమాని చిదురాల వేణుగోపాల్, కోటి టెంట్ హౌస్ యజమాని ఆత్తి కుమారస్వామి, షటిల్ అధ్యక్షులు తీగల వీరస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, మాడుగుల రాజు, కుమారస్వామి, బూర శ్యామ్, విజయ్, సురేష్, జనగం శ్రీనివాస్, నీరటి వెంకన్న, రంగు కుమారస్వామి, బొట్ల మధు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం ప్రవీణ్ కు ఘన సన్మానం

**డిఎస్పీగా ఎంపికైన ప్రవీణ్ ను సన్మానించిన మంత్రి సీతక్క**

**ఏటూరునాగారంలో పండుగ వలె సంబరాలు,,!!**

**హర్షంవ్యక్తంచేసిన మంత్రి సీతక్క,**

**ఏటూరునాగారం ప్రజా జ్యోతి జనవరి 12**



పేదరికంలో జన్మించిన ప్రవీణ్ చదువుకు అడ్డురాదని బావించిన ఆ యువకుడు పట్టుదలతో చదివి గ్రూప్ పరీక్షలు రాశాడు,ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన డి.పి. ప్రవీణ్, గ్రూప్--× పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిశారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి అభినందించారు. అనేక అవరోధాలు, కష్టాలను అధిగమించి కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తాను ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సమయంలో సీతక్క తరచుగా తమ పాఠశాలను సందర్శించే వారని, ఆ సందర్భాల్లో ఆమె చెప్పిన మాటలు తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని తెలిపారు ఆ ప్రోత్సాహమే తనను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని ఆయన అన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు సీఎం కప్ వేదిక

**- తహసీల్దార్ ముప్పు కృష్ణ - నల్లబెల్లి లో అట్టహాసంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ**

**నల్లబెల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్' రెండో ఎడిషన్ క్రీడా పోటీల ప్రచారంలో భాగంగా సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ'ని ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక అధికారులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు కలిసి క్రీడా జ్యోతిని చేబూని ర్యాలీగా సాగారు.?ర్యాలీ అనంతరం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీవో రవి మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక ధారుఢ్యానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనురాధ, ఏపీఎం సుధాకర్, సూపరింటెండెంట్ అబిద్ అలీ,




వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్, రవికుమార్, భిక్షపతి, శేఖర్, శ్రీకాంత్, విజేందర్, మహేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సి.ఎ.లు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అత్యంత పేదరిక నిర్మూలనపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఫోకస్

**మహిళా స్వయం సహాయక బృందాల నేతృత్వంలో అర్హుల గుర్తింపు**

**అధికారులకు మార్గ నిర్దేశం చేసిన మంత్రి సీతక్క**

**ఏటూర్ నాగారం జనవరి 12 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేదరికంలో జీవిస్తున్న కుటుంబాలను సమగ్రంగా గుర్తించి, వారికి సహాయం అందించే దిశగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కీలకమైన కసరత్తును ప్రారంభించింది. ఈ ప్రక్రియలో భాగంగా అత్యంత పేద వర్గాల గుర్తింపు, వారి అవసరాల అంచనా, అలాగే విడతల వారీగా పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, డైరెక్టర్ శృతి ఓజా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సిర్ప్ సీఈవో దివ్య దేవ రాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కేవలం గణాంకాల ఆధారంగా కాకుండా, గ్రామీణ స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే విధంగా పేదరిక గుర్తింపు జరగాలని స్పష్టం చేశారు. ఇందుకోసం స్పష్టమైన ప్రమాణాలు రూపొందించి, ప్రతి కుటుంబం జీవన స్థితి, ఆదాయ వనరులు, నివాస పరిస్థితులు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యంత పేదలను గుర్తించే ప్రక్రియలో మహిళా స్వయం సహాయక బృందాల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్థానిక పరిస్థితులను బాగా తెలిసిన ఈ బృందాల ద్వారా ఇంటింటా సర్వేలు నిర్వహించి, నిజంగా అత్యవసర సహాయం అవసరమైన కుటుంబాలను గుర్తించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అర్హుల గుర్తింపు కోసం విలేజ్ యూనిట్ గా సోషల్ మ్యాపింగ్ జరగాలన్నారు. గ్రామ సభల తరహాలో గ్రామస్తులందరిని ఒక దగ్గరకు చేర్చి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం



చేశారు. అత్యంత పేద కుటుంబాలను గుర్తించిన అనంతరం, వారికి ఉపాధి, నివాసం, ఆరోగ్యం, పోషణ, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో విడతల వారీగా సమగ్ర సహాయం అందించే కార్యాచరణ రూపొందించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. లక్ష్యం కేవలం సహాయం ఇవ్వడం కాకుండా, ఈ కుటుంబాలను దీర్ఘకాలికంగా స్వయం ఆధారితంగా నిలబెట్టడం కావాలని ఆమె స్పష్టం చేశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా అత్యంత పేదలను గుర్తించే ప్రక్రియ విడుదల వారిగా చేపట్టాలని, అత్యంత వెనుక పడ్డ ప్రాంతాలకు తొలుత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా కొన్ని కుటుంబాలకు కావలసిన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోలేకపోతున్నారని, వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. దీనికి సంబంధించి త్వరలో సీఎం నేతృత్వంలో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో పేదరిక నిర్మూలన దిశగా ఒక వ్యవస్థాత్మకమైన, మానవీయమైన మార్గం రూపొందుతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యుత్‌శాఖ గృహజ్యోతి లబ్ధిదారులకు శుభాకాంక్షలు

**ఏటూరునాగారం జనవరి 12 ప్రజాజ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విద్యుత్‌శాఖ గృహజ్యోతి పథకం, వ్యవసాయానికి ఉచిత కరెంటు సద్వినియోగం చేసుకుంటున్న రైతులకు, లబ్ధిదారులకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాక్షలను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపినట్లు డీఈ పురుషోత్తం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పలువురు గృహ జ్యోతి లబ్ధిదారులకు, రైతులకు శుభాకాంక్షల పత్రాన్ని అందజేశారు. డీఈ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి పథకం, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వల్ల లబ్ధిదారులకు కలిగే లాభాలను వివరించామన్నారు. ప్రతి రైతు కూడా స్టార్టర్లకు కెపాసిటర్లను అమర్చుకొని విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు. మా సిబ్బందికి సహకరించి నాణ్యమైన నిరంతరం విద్యుత్‌ను పొందాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ఏడీఈ మధుబాబు, ఏఈ స్వామి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సతీష్, లైన్ ఇన్‌స్పెక్టర్ కొండ సమ్మయ్య, లైన్‌మెన్ రాజమల్లయ్య, జూనియర్ లైన్‌మెన్ అమర్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరలో భక్తుల అవస్థలు

**వర్ధనపేట /ఐనవోలు జనవరి 12, ప్రజాజ్యోతి**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో భక్తుల అవస్థలు తీవ్రస్థాయికి చేరాయి. మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రభావంతో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగినా అధికారులతో పాటు ఆలయ కమిటీ ఏర్పాట్లు ఘోరంగా విఫలమయ్యాయంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతర ప్రాంతంలో కనీసంగా డస్ట్‌బిన్‌లను కూడా ఏర్పాటు చేయకపోవడంతో చెత్త నిర్వాహణ పూర్తిగా కుప్పకూలింది. తిన్న ఇస్తార్లు, ప్లేట్లు, చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోతుండటంతో ఆలయ ప్రాంగణం, పరిసర వీధులు దుర్వాసనతో నిండిపోతున్నాయి. వాష్‌బేసిన్‌లు లేకపోవడంతో చేతులు కడుక్కోవడానికి, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక తాగునీటి వసతులు లేమి కారణంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు క్యూ లైన్లలో దాహంతో అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితిని ఉపయోగించుకుని ప్రైవేటు వ్యాపారులు నీటి సీసాల్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరుగుదొడ్లు, స్నాన ఘట్టాల పరిపాలన కూడా అధ్వాన్నంగా ఉందని భక్తులు మండిపడుతున్నారు. కోట్ల రూపాయల ఆదాయం వచ్చినా భక్తులకు కనీస సౌకర్యాలు అందించలేకపోవడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చురుగ్గా స్పందించి జాతర ముగిసేలోపు డస్ట్‌బిన్‌లు, వాష్‌బేసిన్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా పారిశుద్ధ్య చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**రిమాండ్ కు తరలింపు**

**మూడు కిలోల గంజాయి స్వాధీనం**

**చెన్నారావుపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ యువతను మత్తుకు బానిస చేస్తున్న ఒక వ్యక్తిని సోమవారం రోజు చెన్నారావుపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి సుమారు మూడు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం ప్రదీప్ అనే వ్యక్తి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఛత్తీస్ గడ్ రాష్ట్రం నుండి గంజాయిని కొనుగోలు చేసి దానిని మండలంలోని పలు గ్రామాల్లో అవసరం ఉన్నవారికి అత్యధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు.. నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అక్కల్చెడ క్రాస్ రోడ్ వద్ద మాటువేశారు. నిందితుడు గంజాయితో అటుగా రాగానే పక్క ప్లాన్ తో అదుపులో తీసుకొని అతని దగ్గర నుండి మూడు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుని పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ పంపిణి

వర్ధన్నపేట జనవరి 12, ప్రజా జ్యోతి



కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం యాకాంబ్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కార్యదర్శి మెరుగు స్వామి ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే స్పందించి కానా అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 20వేల విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జనగాం యాకయ్య, మండల కార్యదర్శి సట్ల సూరయ్య తదితరులు ఉన్నారు.

## మట్వాడ పోలీసులచే రోడ్ సేఫ్టీ అవగాహన




**వరంగల్ సిటీ, జనవరి 12(ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశం ప్రకారం మట్వాడా పోలీసు స్టేషన్ ఎస్సై శివకృష్ణ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నగరంలోని భద్రకాళి టెంపుల్ దగ్గరలో సోమవారం జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారిపై వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపారు. హెల్మెట్ ధరించడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, ద్వారా జరిగే అనర్థాల గురించి మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా బండ్లు నడపాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలకు సంబంధించిన అన్ని కాగితాలు కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రానున్న సంక్రాంతి మరియు మేడారం పండుగ దృష్ట్యా దొంగతనాల నివారణ కోసం ప్రజలు పాటించాల్సిన, అప్రమత్తంగా ఉండేందుకు చేపట్టవలసిన మార్గదర్శకాలతో కూడిన ప్రతులను ప్రజలకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మట్టేవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సుమారు 100మంది ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సీఎం కప్ 2025-26 అవగాహన ర్యాలీ

చెన్నారావుపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2025--26 క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ శివానంద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్ రెడ్డి,ఆర్ఐ రషీద్‌తో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే సీఎం కప్ ప్రధాన లక్ష్యమని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్థాయిలో పోటీలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ ర్యాలీలో చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, జోజిపేట సర్పంచ్ చందు, ధర్మ తండ సర్పంచ్ రవి,ఖాదర్పేట సర్పంచ్ సంధ్య మహేందర్, చెరువు కొమ్ము తండా సర్పంచ్ మహబూబ్‌సింగ్, బోడ మాణిక్యం తండా సర్పంచ్ ఉమా మోహన్, చెన్నారావుపేట ఉప సర్పంచ్ దొంతి శ్రీను,వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దేన రమేష్, ప్రతాప్ రెడ్డి, అశోక్, టప్పెట రమేష్‌లతో పాటు కళనాయక్ తండా కార్యదర్శి వికాస్ గోదిశాల, కారోబార్ సురేష్, జల్లి, చెన్నారావుపేట, అమీనాబాద్ పాఠశాల శారీరక విద్య ఉపాధ్యాయులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని బోధనలే నేటి యువతకు ఆదర్శం

**ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు**




**వరంగల్ సిటీ, జనవరి 12(ప్రజాజ్యోతి):** స్వామి వివేకానంద 164వ జన్మదిన వేడుకలను మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాల నుండి పాపయ్య పేట్ చమన్ లోని వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లను ఉద్దేశించి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1893 సెప్టెంబర్ 11న జరిగిన "ప్రపంచ మత సదస్సులో" స్వామి వివేకానంద వివిధ దేశాల మత ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ నా ప్రియమైన అన్నలారా, అక్కల్లారా అని సంబోధిస్తూ చేసిన ప్రసంగం సభికులను ఎంతో ఉత్సాహం మరియు ఆనందపరిచిందని, హిందూమత గొప్పతనాన్ని విశ్వ మానవులంతా ఒకే కుటుంబమని అదే వసుదైక కుటుంబమని, యువకుల కోసం తన ప్రసంగాల ద్వారా యువతను ఉత్తేజపరిచి ఆదర్శప్రాయుడిగా నిలిచాడనీ అన్నారు. వారి ప్రసంగాలు బోధనల ద్వారా యువతలో ఆత్మస్థైర్యం పెంపొంది వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు దూసుకు వెళ్లి లక్ష్యాన్ని, విజయం సాధించాలని తద్వారా మన దేశానికి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకుడు నాగ శ్రీనివాస్, భాస్కర్ ,పరేష్ కుమార్, సీనియర్ వాలంటీర్ సాకేత్, పూర్ణ చారి, సాయి ,హర్షిత్, రోహిత్, శ్రీధర్, దుర్గ, నీరజ్,రుత్విక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ బాధ్యులు**



**వరంగల్ సిటీ, జనవరి 12 (ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేటలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను జర్నలిస్టులకు కేటాయిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ దంపతులు ప్రకటించడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తుందని తెలిపారు. కానీ ఈ కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ మంది జర్నలిస్టులు బీపీఎల్ పరిధిలో ఉన్నవారేనని చెప్పారు. వీరు కొన్నేళ్ళుగా జర్నలిజం వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు గత బి.ఆర్.యస్. ప్రభుత్వం అర్హులైన చాలా మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చినప్పటినుంచి కొత్త అక్రిడేషన్ కార్డులను జారీ చేయలేదని, ఈ కారణాల వల్ల వృత్తిలో రానిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులకు నోచుకోలేదని తెలిపారు. కావున ఈ అంశాన్ని పరిశీలించి లబ్ధిదారుల ఎంపికలో సముచితమైన నిర్ణయం తీసుకొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పాడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఈర్ల సురేందర్, జిల్లా నాయకుడు గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బివిపి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందుని జయంతి



**వరంగల్ సిటీ, జనవరి 12(ప్రజాజ్యోతి):** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగలు శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. హన్మకొండలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో బివిపి జిల్లా అధ్యక్షుడు డా. డి సుధీర్ కుమార్ పాల్గొని వివేకానందుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని, తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. వివేకానందుడు నేటి యువతకు మార్గ నిర్దేశకుడు అని అన్నారు. బివిపి కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందున్ని ఆదర్శంగా తీసుకునే భారత్ వికాస్ పరిషత్ అనే స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినట్లు తెలిపారు. బివిపి ఉపాధ్యక్షుడు చంచల్ అగర్వాల్ మాట్లాడుతూ దేశభవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న వివేకానందుని మాటలు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకట రమణ, ప్రిన్సిపాల్ సంగీత, బివిపి బాధ్యులు పి వివేకానందప్రసాద్ డా. స్విర్ల, రామానుజస్వామి, ప్రొ. రామన్న తదితరులు పాల్గొన్నారు. చివరగా 275 మంది విద్యార్థులకు 'స్వామి వివేకానందుని జీవిత 'చరిత్ర' పుస్తకాలను రూ.4125 విలువైనవి బివిపి తరపున పంపిణీ చేసారు.

# ఇంటర్ పరీక్షలు సమన్వయంతో నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సత్య శారద - ఫిబ్రవరి 2 నుండి ప్రయోగ పరీక్షలు**



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 12 (ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 2 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను అన్ని విభాగాల వారీగా, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఉదయం, సాయంత్రం రెండు పూటలా నిర్వహించబడుతాయని, ఈ సం. 28 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో, 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించ బడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సం. జనరల్ 5386, ఒకేషనల్ 839 మొత్తం 6225 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 4977, ఒకేషనల్ 855 మంది మొత్తం 5832 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలు పటిష్ఠంగా జరగాలన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్, విద్య-వైద్యం, పోలీస్, రెవెన్యూ, పోస్టల్, ఆర్టీసీ తో పాటు డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, రఫీ, సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ జనవరి 12 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయ లక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డి డబ్ల్యు ఓ రాజమణి లు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. మొత్తం దరఖాస్తులు 129 రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 52 దరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 77 వచ్చాయని, స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖకు ఎండార్ చేస్తూ పరిష్కార నిమిత్తం సంబంధిత శాఖల అధికారులతో నేరుగా దరఖాస్తు దారుని తో మాట్లాడించి సమస్యను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనీ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాలపై వచ్చిన వినతులను పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో డిబిసిడిఓ పుష్పలత డిసిఓ నీరజ డిపిఓ కల్పన, జిల్లా అధికారులు తహశీల్దార్లు, ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**చెన్నారావుపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి యువత వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఆధ్యాత్మికత, భారతీయ సంప్రదాయాలను అలవర్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, సభ్యులు వరంగంటి మల్లయ్య, కృష్ణమూర్తి, నారాయణ రెడ్డి, సత్తయ్య, మహేందర్ రెడ్డి, తాళ్ళపెల్లి నర్సయ్య, కొమ్మాలు, గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం

**చెన్నారావుపేట జనవరి 12 ( ప్రజా జ్యోతి)**



పాత ముగ్దుంపురం గ్రామ పంచాయితీ పరిధిలో నెలకొన్న కోతుల సమస్యను నివారించేందుకు సోమవారం ప్రజాప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించారు. చెన్నారావుపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, పాత ముగ్దుంపురం సర్పంచ్ ననుమాస కరుణాకర్, అక్కల్చెడ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, నర్సంపేట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధి చీకటి ఓదెలు, ఉపసర్పంచ్‌లు దొంతి శ్రీను, అల్వాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శంషుద్దీన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొని, కోతుల బెడద నుంచి గ్రామస్తులకు విముక్తి కలిగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.అనంతరం, నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లు మరియు ఉపసర్పంచ్‌లను పాత ముగ్దుంపురం సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్, వార్డు సభ్యులు మదాసి అనిత రమేష్, జన్ను రమేష్, లక్ష్మణచారిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, కారోబార్ కలవచర్ల సాంబయ్య, పంచాయతీ సిబ్బంది మేకల రాజు, నాంపల్లి ఐలు మల్లు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**వెంకటాపూర్ జనవరి 12 (ప్రజాజ్యోతి):** ప్రపంచ దేశాలలో తన ప్రసంగాలతో ఆలోచింపచేసిన స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రోజు బ్రహ్మచారి అన్నారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేశారు.అనంతరం బ్రహ్మచారి మాట్లాడుతూ..వివేకానందుడు చిన్నతనం నుండే ఆధ్యాత్మికం వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారు. స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.యువశక్తి అనేది అణుశక్తి కంటే బలమైందన్నారు.యువజన చైతన్యమే లక్ష్యంగా యువత భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశవిదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని,నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బానోత్ యోగి,కాంతాల ప్రేమేందర్ రెడ్డి,మెట్టు రజినీకర్, మెంతుల వంశీ,బైకని రాకేష్, బానోత్ రవీందర్,వార్డు సభ్యులు బానోత్ సునీల్,నల్ల కోటి తదితరులున్నారు.



## ఉమామహేశ్వర దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 12** గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయ నూతన కమిటీ ని స్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ గండు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా బాపాన్ని సాంబయ్య ఉపాధ్యక్షులుగా తిప్పని విష్ణు డైరెక్టర్లుగా ఆకుల రవీందర్ కేశెట్టి



వికాస్ గంపల కుమార్, రత్నం మొగిలి ఎల్లంకి శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, పాలకుర్తి సాంబయ్య లు ఎన్నికయ్యారు.

## రామప్ప దేవాలయం హుండీల ఆదాయం రూ.6 లక్షల 71 వేలు

**వెంకటాపూర్ జనవరి 12 (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన శ్రీ రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయం హుండీలను సోమవారం ఉదయం 11 గంటలకు తెరిచి లెక్కించారుఅబశ్రీశ్రీ.కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయ సూపరిండెంట్ కె.కుమారస్వామి సమక్షంలో విప్పి లెక్కించగా నోట్ల ద్వారా రూ.6 లక్షల 10 వేల 530 రూపాయలు,నాణెముల ద్వారా రూ.61 వేల 424 రూపాయలు మొత్తం రూ.6 లక్షల 71 వేల 954 రూపాయలు వచ్చినట్లు రామప్ప దేవాలయం ఈఓ బిల్లా శ్రీనివాస్ తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు, పాలంపేట గ్రామ సర్పంచ్ చల్ల కొండ రాజు,ముఖ్యఅర్చకులు కె.హరీష్ శర్మ,అర్చకులు ఉమాశంకర్,పోలీస్ సిబ్బంది, శ్రీవల్లి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు తెలిపారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎస్ రామ కృష్ణారావు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యా సంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకు ముందు సిఎస్ రామ కృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు



చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేదా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డిఓ లు సుమ, ఉమారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ..

### క్రీడజ్యోతి ర్యాలీలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీవో

**ఖానాపూర్/జనవరి 12: (ప్రజా జ్యోతి)**
ఖానాపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీ తహశీల్దార్ రమేష్, మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యం వెలికితీయడానికి క్రీడాజ్యోతి ర్యాలీ




దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఎంపీఓ సునీల్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా,పంచాయతీ కార్యదర్శి సుప్రజ తదితరులు ఉన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :**
రైతు రిజిస్ట్రీ అనేది రైతుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే ఒక ముఖ్యమైన కార్యక్రమని, ఇది అగ్రి స్టాక్ అనే వ్యవసాయ కంప్యూటరీకరణ ప్రణాళికలో భాగంగా అమలు అవుతోందని, రైతుల పేరు, చిరునామా, మొబైల్ నంబర్, భూమి వివరాలు ఇందులో నమోదు అవుతాయని. ఈ రిజిస్ట్రీ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా చేరతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పీఎం కిసాన్ పంట బీమా, సబ్సిడీలు వంటి పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని, ప్రతి రైతుకు ఒక ప్రత్యేక డిజిటల్ ఐడి ఇస్తారన్నారు. ఇది పారదర్శకతను పెంచి, మోసాలను తగ్గిస్తుందని, ఈ రిజిస్ట్రీ ద్వారా రైతుల భూమి వివరాలు సులభంగా గుర్తిస్తరన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను అర్థం చేసుకుని కొత్త విధానాలు రూపొందించగలదని, పంటలపై సలహాలు, బీమా, రుణాలు వంటి సేవలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒక సమగ్ర వేదికగా పనిచేస్తుందని, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవసాయ రంగం మరింత ఆధునికమవుతుంద న్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఇది ఒక కీలక సాధనంగా మారుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సదుపాయాలు పెరగడం అవసరమన్నారు. రైతు రిజిస్ట్రీ ద్వారా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం అవుతుందని, జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ వ్యవసాయ శాఖకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి గ్రామానికి వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. పీఎం కిసాన్ తదుపరి వాయిదా డబ్బులు రైతుల ఖాతాలో జమ కావాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరని, రైతులందరూ కూడా తప్పనిసరిగా సంబంధిత ఏ ఈ ఓ ద్వారా కానీ మీ దగ్గరలో మీసేవ కేంద్రంలో కానీ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ రైతులను కోరారు.

# మృతుడి కుటుంబానికి చేయూత

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 12**



గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన పైడిమల్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు దుంప నర్సయ్య మాజీ ఉపాధ్యక్షులు సామల సుధాకర్ మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంగా 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుంప రాములు దుంప గణేష్ దుంపరాజు దుంప సారయ్య కూరపాటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ప్రభాకర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 12**



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గణపురం మండల కేంద్రానికి చెందిన కాంబత్తుల ప్రభాకర్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమర్తపు మొగిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం లో చురుగ్గా పనిచేస్తున్నందుకుగాను ప్రభాకర్ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో సంఘంలో ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు అమర్తపు మురళి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం సతీష్ కుమార్ , గౌరవ అధ్యక్షులు గోనె భాస్కర్ భీమనాథుని సత్యనారాయణ షేర్ కుమారస్వామి లకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోరమండల్ గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

**వెంకటాపూర్ జనవరి 12 (ప్రజాజ్యోతి):**




కోరమండల్ గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు సోమవారం నిర్వహించారు. కంపెనీ ఉత్పత్తులను మహిళలు అందమైన ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ముఖ్యఅతిగా హాజరైన సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ విజేతలైన వినీత,నవత,దివ్యలకు బహుమతులు అందించారు. పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను కంపెనీ ప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు హుస్సేన్ బాషా,బిక్షపతి,ఫీల్డ్ స్టాఫ్ దిలీప్,గఫర్,ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం నిర్వాహకుడు రెడ్డి పవన్,రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్ .హెచ్. పీ. కాంట్రాక్ట్ పోస్టుల మెరిట్, ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 12 (ప్రజాజ్యోతి) : జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ జనగామ జిల్లా ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా కార్యాలయము లో నేషనల్ హెల్త్ మిషన్ నందు ఖాళీగా ఉన్న ఎం.ఎల్ .హెచ్. పీ. (07) పోస్టులు (నోటిఫికేషన్ 11 /2025, తేది 21 నవంబర్ 2025) కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి 24 నవంబర్ 2025 నుండి 29 నవంబరు 2025 రోజు వరకు స్వీకరించిన ధరఖాస్తులకు సంబందించిన మెరిట్ మరియు ఎంపికైన అభ్యర్థుల జాబితాలను జనగామ జిల్లా అధికారిక వెబ్సైట్ **https://jangaon.telangana.gov.in//** లో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా కార్యాలయము లో నోటీసు బోర్డుపై, ఉంచినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కావూరి మల్లిఖార్జున రావు సోమవారం తెలిపారు. ఈ జాబితాలకు సంభంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 12 జనవరి 2026 నుండి 17 జనవరి 2026 రోజు సాయంత్రము 5 గంటల లోపు జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు స్వయముగా సమర్పించాలని తెలిపారు. ఎంపిక ఐన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో వ్యక్తిగతంగా 19 జనవరి 2026 రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు హాజరు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కావూరి మల్లిఖార్జున రావు, తెలిపారు.

# జిల్లాలో బాయర్--డ్రోగో డ్రోన్ వ్యవసాయ సేవల ప్రారంభం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12,(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బాయర్ సంస్థ--డ్రోగో డ్రోన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆధునిక డ్రోన్ వ్యవసాయ సేవలను తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి పాల్గొని డ్రోన్ స్ప్రేయింగ్ సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత వినియోగంతో రైతుల శ్రమ గణనీయంగా తగ్గడమే కాకుండా, సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఖచ్చితమైన స్ప్రేయింగ్ వల్ల పంట దిగుబడులు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజుకుమార్, ఏఈఓలు పాల్గొని రైతులకు డ్రోన్ వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించారు. బాయర్ సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ డ్రోన్ సేవల విధానం, అలాగే సంస్థ ఉత్పత్తులైన కౌన్సిల్ యాక్టివ్, బికోటా గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు 250 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. తక్కువ ధరలకే డ్రోన్ స్ప్రేయింగ్ సేవలు అందిస్తున్నందుకు రైతులు బాయర్ సంస్థను అభినందించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించడం వల్ల రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని, ఇలాంటి ఆధునిక సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



**పరకాల, జనవరి 12,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం వార్డు ఇన్చార్జ్ దార్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొయ్యడ శ్రీనివాస్, 9వ వార్డు ఎన్నికల ఇంచార్జ్, సంగెం మండల మాజీ ఎంపీపీ కందకట్ల నరహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్లంది సురేష్, బండారి కృష్ణ, వంగర సుమలత, రావుల సాంబయ్య, తిరుపతి, తంగేళ్ల నవీన్ రెడ్డి, మహేందర్, కుమార్,సురేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో కరెప్షన్.. బిజెపితో అభివృద్ధి సాధ్యం..

### జీ రాంజీ పథకం ద్వారా పేద ప్రజలకు లబ్ది...

### మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**పరకాల, జనవరి 12,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను 22 వార్డులు బీజేపీ గెలవాలన్న లక్ష్యంతో కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మాజీ ఎంపీ, హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలోని మహాదేవ కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పరకాల ప్రాంతం ఎప్పటి నుంచో బీజేపీ కంచుకోటగా ఉన్నదని, మున్సిపల్ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రతి వార్డుకు ఇన్‌చార్జులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి పబ్లిసిటీ ఎక్కువ, పని తక్కువ అని విమర్శించారు. జీ--రాంజీ పథకం ద్వారా ఉపాధి హామీ రోజులు పెంచి, నిధులను 15 రోజుల్లో చెల్లిస్తున్నట్లు తెలిపారు. మోదీ ఉద్దేశం ప్రతి పైసా ప్రజలకు చేరాలన్నదేనని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి ఆర్పి జయంత్ లాల్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి ,సంఘ పురుషోత్తం, ఎర్ర రామన్న ,బాసాని సోమరాజు, మార్త బిక్షపతి, మేకల రాజవీరు, కుక్కల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా పోలీస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**శాయంపేట జనవరి 12 ప్రజా జ్యోతి :**



పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రెస్ మిత్రుల జట్ల మధ్య సోమవారం పత్తిపాక శివారు గ్రౌండ్ లో జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్లో పోలీస్ జట్టు విజయం సాధించింది. ఏసిపి, సీఐ,ఎస్ఐ లు బ్యాటింగ్ తో అలరించారు. అనంతరం గెలుపొందిన జట్టుకు బహుమతి అంద జేశారు. అనంతరం ఏసీబీ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు జర్నలిస్టుల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరగడం శుభ పరిణామమని మ్యాచ్ క్రీడా స్ఫూర్తితో ఉత్కంఠ భరితంగా సాగిందన్నారు. అనంతరం విజేత జట్టుకు మరియు రన్నర్ జట్టుకు బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సీఐ,రంజిత్ రావు, ఆత్మకూరు పరకాల సిఐ క్రాంతి కుమార్, శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, పరకాల ఎస్ఐ రమేష్, పవన్, దామెర ఎస్సై కొంక అశోక్, ఆత్మకూరు ఎస్సైతిరుపతి, పోలీస్ సిబ్బంది, శాయంపేట మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా దువ్వ నవీన్

**ధర్మసాగర్, జనవరి 12 (ప్రజాజ్యోతి)**



భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి జీ స్ఫూర్తిదాయక నేతృత్వంలో వరంగల్ జిల్లా పదాధికారులను జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రకటించారు. ఇందులో భాగంగా బీజేపీ జిల్లా కార్యదర్శి గా దువ్వ నవీన్ ను నియమించారు. ఈ సందర్భంగా దువ్వ నవీన్ మాట్లాడుతూ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి జి, జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి మార్గనిర్దేశంతో ఈ నూతన వరంగల్ జిల్లా కమిటీ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి, ప్రతి ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు ప్రజాప్రతినిధులుగా గెలుపు దిశగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. జిల్లా స్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు తోడ్పాటు అందిస్తూ, ప్రజల ఆశీస్సులు అందుకునేలా కాషాయ జెండాను వరంగల్ జిల్లాలో ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ నా మీద నమ్మకం తో వరంగల్ జిల్లా బీజేపీ కార్యదర్శి గా నాకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి, నా యొక్క రాజకీయ గురువు అరూరి రమేష్, జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, రావు పద్మ గారికి కొండేటి శ్రీధర్, సంతోష్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి, కేశవ రెడ్డి,వన్నాల వెంకట రమణ, మడికొండ బీజేపీ మండల నాయకులకు, తోటి కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుంది

### సంక్రాంతి క్రీడా పోటీల ప్రారంభంలో హెచ్ఎం యాకూబ్ రెడ్డి

**నల్లబెల్లి, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):**



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలను మెరుగుపరుస్తాయని రంగాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నం యాకూబ్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలో యువజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.?ఈ సందర్భంగా యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని "ఆకాంక్షించారు. క్రీడల వల్ల సంపూర్ణ ఆరోగ్యం, దేహదారుఢ్యం సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని అలవరుచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు), యువజ్యోతి యూత్ క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

**వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటాం : సీఎం రేవంత్ రెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12,(ప్రజా జ్యోతి):** దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ లు పాల్గొన్నారు. ముందుగా వారిని రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రణామ్ కార్యక్రమం ద్వారా వయోవృద్ధులను ఆదుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుండి 15 శాతం వరకు కోత విధించేలా బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యత లేని వారికి సమాజం పట్ల బాధ్యత ఎలా ఉంటుందంటూ ఆయన ప్రశ్నించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రం హనుమకొండలో ప్రారంభం కావడం గర్వకారణమని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ మాట్లాడుతూ, 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యాలు కల్పించడం ద్వారా వారు తమ సమయాన్ని సార్థకంగా గడిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రక్తదానం మరియు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి -- జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత లక్ష్యసాధనలో స్వామి వివేకానందుని మార్గాన్ని అనుసరించాలని రెడ్ క్రాస్ చైర్మన్ పిలుపునిచ్చారు.

**ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు**

ఇదే సందర్భంగా ట్రాన్స్‌జెండర్‌లను సమాజంలో సమానంగా చూడాలనే ఉద్దేశంతో, మునిసిపల్ మరియు కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌లను కోఆప్షన్ సభ్యులుగా తీసుకునే నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ట్రాన్స్‌జెండర్ సంఘం తరఫున అభినందించారు. ఈ నిర్ణయం ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక సాధికారతకు మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ సంఘం సలహాదారుడు మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు సంఘం తరఫున ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోడా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఇ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు),జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ల రమణ రెడ్డి, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, వృద్ధులు డి. సాంబమూర్తి, కుక్కల సమ్మయ్య, కె. వీరభద్ర రెడ్డి, డా. పి.వి. శ్రీనివాస్ రావు, సిద్ధోజు విద్యా సాగర్, శ్రీపాద సుధాకర్ రావు,పి. సరళ, టి. శోభా కుమారి, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కట్టపై అక్రమ నిర్మాణాలు

**అధికారుల తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్**

**నల్లబెల్లి, జనవరి 12 ( ప్రజా జ్యోతి):** ఎస్సారెస్పీ కాలువ కట్టపై సాగుతున్న అక్రమ నిర్మాణాలకు నీటిపారుదల శాఖ అధికారుల అవినీతే కారణమని నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆరోపించారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎస్సై వడిచర్ల గోవర్ధన్ కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ. నీటిపారుదల శాఖ డీఈ రవి, ఏఈఈ పవిత్రల అండదండలతోనే ఎస్సారెస్పీ డిబిఎం.38 కాలువ కట్టపై అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా వెలుస్తున్నాయని మండిపడ్డారు. అధికారుల అవినీతి కారణంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, కాలువ రక్షణ గోడలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.?అక్రమ నిర్మాణాలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, అవినీతికి పాల్పడుతున్న సంబంధిత అధికారులపై



కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ ఆస్తులను కాపాడి, కట్టపై ఉన్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసంపల్లి ప్రభాకర్, మేరగుర్తి రమేష్, బత్తిని హరీష్, కనుబైన సురేష్, మర్రి రాజు, మూడు రవీందర్, నంగునూరి మల్లాచారి, కోడూరు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి**




**సుల్తానాబాద్, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఫోరం అధ్యక్ష పదవికి నామని రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుల సమష్టి అభిప్రాయంతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్లుగా ఏరుకొండ స్రవంతి రమేష్, అబ్బోజి కవిత బ్రహ్మచారిలను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పు లక్ష్మి, క్యాషియర్‌గా జూపల్లి తిరుమలరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికతో సర్పంచ్ల ఫోరం కార్యకలాపాలకు మరింత బలం చేకూరనుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి మాట్లాడుతూౌ మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే సర్పంచ్ల ఫోరం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్పంచుల ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, అందరి సహకారంతో ఫోరాన్ని మరింత చురుకుగా నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మినుపల ప్రకాష్ రావు, దన్నయ్యకు దామోదర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఫోరం విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## జమ్మికుంట మున్సిపల్ ఓటరు తుది జాబితా విడుదల

**జమ్మికుంట, జనవరి12 ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు సోమవారం తుది ఓటరు జాబితాను విడుదల చేశారు. మున్సిపాలిటి లో 30 వార్డులు, 60 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. తుది జాబితా లో మొత్తం ఓట్లు 34,455 కాగా పురుషుల ఓట్లు 16,615,మహిళల ఓట్లు 17,639, ఇతరులు 1ఉన్నారు. 140 ఓట్లు తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ వెల్లడించారు. అన్ని అభ్యంతరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తుది జాబితాను ఖరారు చేసినట్లు తెలిపారు..

## సుల్తానాబాద్ సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్ ఏకగ్రీవ ఎన్నిక

**సుల్తానాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో మండలంలోని రామునిపల్లి గ్రామ సర్పంచి కోదాటి సాయికిరణ్ ను ప్రధాన కార్యదర్శిగా సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ, సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఫోరం వేదికగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శిని అభినందించారు.

